ద్రవ్య సరఫరా - కొలమానాలు

ద్రవ్యం, ద్రవ్యం భావన, విధులు

ప్రస్తుతం ఉన్న ద్రవ్య మార్పిడి విధానికి పూర్వం వస్తు మార్పిడి విధానం(Barter system) ఉండేది. ఆ కాలంలో వాణిజ్యమంతా వస్తు మార్పిడిలోనే జరిగేది. ఈ విధానంలో అనేక సమస్యలు న్నాయి. వివిధ వస్తువుల విలువను ఒక కామన్ యూనిట్‌గా గణించడానికి అవకాశం లేదు. వస్తు వుకు సరైన విలువ నిర్ధారించలేం. కొనుగోలు, అమ్మకందారులు మార్చుకునే వస్తువులకు ఇరువురి అవసరాలు తీర్చే శక్తి ఉండాలి.

ద్రవ్య భావన: ద్రవ్యాన్ని (లోహ యుగంలో) వివిధ లోహా లతో తయారు చేసేవారు. వాటికి నాణేల పద్ధతిలో స్థిర విలువలు ఆపాదించి, వస్తు కొనుగోళ్లకు ఉపయోగించేవారు. క్రమంగా బంగా రం, వెండి, రాగి వంటి లోహాలతో ద్రవ్యం తయారు చేయడం మొద లైంది. కాలక్రమేణ పేపరు కరెన్సీ అమల్లోకి వచ్చింది. నాణేలు, పేపరు కరెన్సీ ముద్రణ ఒక నియంత్రిత వ్యవస్థ ద్వారా జరుగుతుంది. 'కాగితం కరెన్సీ నాణేలు రెండూ చలామణిలో ఉన్నప్పుడు లోహ నాణేలు మాయమై, కాగిత ద్రవ్యం మిగులుతుంద'ని బ్రిటిష్ ఆర్థిక సలహాదారు గ్రేషమ్ పేర్కొన్నారు. దీన్ని 'గ్రేషమ్ సిద్ధాంతం' అం టారు.

ద్రవ్యం విధులు

- **విలువల బదిలీ:** వివిధ వ్యక్తులు, సంస్థలు, ప్రదేశాల మధ్య సుల భంగా, సౌకర్యవంతంగా విలువలను ద్రవ్యం బదిలీ చేస్తుంది.
- **వినిమయ మాంధ్యం:** వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లను నిర్ధారిం చిన విలువ వద్ద జరుపుకోవడానికి ద్రవ్యం గొప్ప వినిమయ మాంధ్యంగా ఉపయోగపడుతుంది.
- **గణాంక కొలమానం:** వస్తుసేవలు, వినిమయ విలువను యూని ట్లలో కొలిచే సాధనంగా ద్రవ్యం ఎంతో ప్రాముఖ్యం సంతరించు కుంది.

సులభంగా తరలించే అవకాశం, సర్వాంగీకారం, తేలికగా గుర్తించ గలగడం, విలువల విభజన, మన్నిక, నిల్వ యోగ్యత లాంటి లక్షణాలతో ప్రపంచ వాణిజ్య ఆర్థిక కార్యక్రమాలను ద్రవ్యం ఎంతగానో ప్రభావితం చేస్తోంది.

ద్రవ్య అర్థ విశదీకరణ

- **సంప్రదాయ విధానం:** ఇది అతి ప్రాచీన విధానం. దీని ప్రకారం ద్రవ్యం ఒక వినిమయ సాధన మని, మనీ స్టాక్ లేదా M = C + Dగా చెప్పారు. ఆర్థిక వ్యవస్థలో చలామణిలో ఉన్న ద్రవ్యం(M), ఆ దేశంలోని ప్రజల వద్ద కరెన్సీ(C), సేవింగ్ డిపాజిట్లు(D)కు సమానమని సంప్రదాయ విధానం తెలుపుతోంది.
- **చికాగో విధానం:** దీన్ని చికాగో యూనివర్సిటీ ప్రొఫెసర్ మిల్టన్ ఫ్రీడ్ మన్ ప్రతిపాదించాడు. సంప్రదాయ విధానంలో చెప్పిన M=C+D తో పాటు, బ్యాంకుల్లో టైం డిపాజిట్లు, చెక్కులు, మరే ఇతర కరెన్సీ అయినా ద్రవ్యంగా పరిగణించవచ్చని ఫ్రీడ్‌మన్ పేర్కొన్నాడు.
- **గర్లే, షా విధానం:** ద్రవ్యానికి దగ్గరగా ఉన్న ఏ ఫైనాన్షియల్ ఆస్తి అయినా లేదా ఏ ప్రత్యామ్నా యమైనా ద్రవ్యమేనని.. అంటే M=C+D+TD+ chequable amount+ డివిడెంట్ వారెంటీ+ షేర్ సర్టిఫికెట్స్+ బాండ్స్ + సెక్యూరిటీస్ + పోస్టాఫీస్ డిపాజిట్లు. ఆర్థిక మధ్యవర్తిత్వాన్ని నెరి పే ప్రతీ సాధనం ద్రవ్యమేనని గర్లే, షా తె లిపారు.
- **సెంట్రల్ బ్యాంకు విధానం:** దేశంలో చలామణి లోకి జారీ అయిన మొత్తం బ్యాంకు క్రెడిట్ ఆ దేశంలో ద్రవ్య సరఫరాతో ముడిపడి ఉంటుంది. రాడ్‌క్లిఫ్ కమిటీ రిపోర్ట్ ప్రకారం ఆర్థిక వ్యవస్థ లోని లిక్విడిటీ జారీ అయిన బ్యాంకు పరపతి

మొత్తాలకు ప్రత్యామ్నాయం. అది ఎంత మొత్తం విలువకు సమా నం అనేది చెప్పలేమని ఈ రిపోర్టు పేర్కొంది. ద్రవ్య విధానం ద్వారా దేశంలోని సెంట్రల్ బ్యాంకులు పరపతి నియంత్రణ చేస్తాయి. కాబట్టి మొత్తం అన్ని రకాల రుణాలు దేశంలో ద్రవ్య సరఫరాతో ముడిపడి ఉంటాయి.

ద్రవ్యం సరఫరాలో అంశాలు

ఆర్‌బీఐ ముద్రించే నాణేలు, కాగితం కరెన్సీలనే లీగల్ టెండర్ మనీ అంటారు. ఈ రెండింటినే ఎక్కువ మంది ప్రజలు వాడతారు. చెక్కుల ద్వారా కూడా చెల్లింపులు ఎక్కువవుతుం టాయి. దేశంలో మొత్తం చలామణిలో ఉన్న లీగల్ టెండర్ మనీని M_1గా భావిస్తాం. ఆర్‌బీఐ వద్ద ఉన్న మిగతా డిపాజిట్లను కూడా M_1గా భావిస్తాం. అయితే ద్రవ్య విశ్లేషణలో దీన్ని పరిగణలోకి తీసుకోవడంలేదు. M_1 ను న్యారో మనీ అంటారు. ఇది C +Dకి సమానం. దీని గురించి వివరణ పైన చెప్పిన సంప్రదాయబద్ధ విధానంలో ఉంది.

రిజర్వు మనీ (M_0) అంటే చలామణిలో ఉన్న ద్రవ్యం. ఆర్‌బీఐ వద్ద ఉన్న బ్యాంకుల డిపాజిట్లు, ఇతర డిపాజిట్లను రిజర్వు మనీ అంటారు. M_2కు సంబంధించి మొత్తం ద్రవ్య సరఫరాలో M_1 + పోస్టాఫీసు డిపాజిట్లు ఉంటాయి. M_3 అంటే M_2 + పబ్లిక్ టైం డిపాజిట్లు ఉంటాయి. M_3ని బ్రాండ్ మనీగా వ్యవహరిస్తారు. బ్రాండ్ మనీ(M_3)లో సంప్రదాయ ద్రవ్య భావన ప్రకారం ఉండే ద్రవ్యం

పట్టిక: దేశంలో ద్రవ్యస్థాయి(రూ. కోట్లలో)

ఐటమ్	మార్చి 2008 నాటికి	మార్చి 2009 నాటికి
1. M_1(న్యారో మనీ)	1152432	1245557
2. M_3(బ్రాడ్‌మనీ)	4017573	4758404
ఎ. పబ్లిక్ వద్ద ఉన్న కరెన్సీ	568281	666095
బి. బ్యాంకుల వద్ద ఉన్న సేవింగ్ డిపాజిట్లు	575097	573918
సి. బ్యాంకుల వద్ద టైం డిపాజిట్లు	2865141	3512847

(ఆధారం: ఎకనామిక్ సర్వే(2008-09), భారత ప్రభుత్వం)

(C+D)తో పాటు లిక్విడిటీలోకి మార్చుకోదగ్గ ఇతర సాధనాలు.. అంటే చెక్కులు, కాలపరిమితి డిపాజిట్లను కూడా కలుపుతారు. రెడ్ క్లిఫ్ కమిటీ (ఇంగ్లండ్) కూడా ఈ భావనను సమర్థించింది.

పట్టిక ప్రకారం.. 2008-09లో M_1 రూ. 1152432 నుంచి రూ. 1245557 కోట్లకు పెరిగింది. బ్రాడ్‌మనీ(M_3) కూడా రూ. 40.18 లక్షల కోట్ల నుంచి రూ. 47.58 లక్షల కోట్లకు పెరిగింది. దీన్ని బట్టి లిక్విడిటీ ప్రజల దగ్గర ఎక్కువగా ఉండటం వల్ల వస్తు, సేవలకు డిమాండ్ పెరుగుతోందని తెలుస్తోంది. దీనికి సమానంగా ఉత్పత్తులు పెరగపోతే ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి. దేశంలో ద్రవ్యోల్బణ పరిస్థితులను సరిదిద్దడానికి ఆర్‌బీఐ ద్రవ్య/పరపతి విధానాలను సమాయత్తం చేస్తుంది.

ద్రవ్య సరఫరాలో భాగంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఆర్‌బీఐ రుణాలను ఇస్తుంది. ఆర్‌బీఐ దేశంలోని ప్రభుత్వేతర కమర్షియల్ సంస్థలకు రూ.30,12, 673 కోట్ల రుణాలు ఇచ్చింది. 2009 మార్చి నాటికి బ్యాంకుల వద్ద రూ. 13, 22, 847 కోట్ల విలువైన నికర ఆస్తులున్నాయి.

మాదిరి ప్రశ్నలు:

1. ఎక్కువ ద్రవ్యత్వ సమ్మేళనానికి కొలమానం?(JL-07)

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

2. M_3 ద్రవ్య కొలమానంలో చేరనిది?(JL-07)

ఎ) ప్రజల వద్ద ఉన్న నగదు

బి) పోస్టాఫీస్‌ల్లోని డిమాండ్ డిపాజిట్లు

సి) బ్యాంకుల వద్ద ఉన్న డిమాండ్ డిపాజిట్లు

డి) బ్యాంకుల వద్ద ఉన్న టైం డిపాజిట్లు

3. ద్రవ్యం ద్రవ్యం పని చేస్తుంది(Money is what money does) అని పేర్కొన్నది?

ఎ) ఫ్రీడ్‌మన్ బి) ఫిషర్

సి) రాబిన్‌సన్ డి) వాకర్

సమాధానాలు : 1) ఎ, 2) బి, 3) బి

ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటును పూడ్చుకోవడానికి లోటు విత్త విధానాన్ని (ద్రవ్య విధానం) అనుసరిస్తాయి. అందుకు రిజర్వు బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం కలసి కరెన్సీని (నోట్లు + నాణేలు) ముద్రిస్తాయి. ఈ కరెన్సీ ప్రజల వద్దకు చేరుతుంది. ఇలా చేరిన మొత్తంలో ప్రజలు కొంత తమ దగ్గరే ఉంచుకొని, మిగతా మొత్తం బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తారు. రిజర్వు బ్యాంకు మాజీ, ప్రస్తుత సిబ్బంది కూడా ప్రజల్లో భాగమే. వీరిని పోషకులు (Privileged People) అంటారు. వీరు కొంత మొత్తాన్ని ఆర్‌బీఐ వద్ద డిపాజిట్ చేసుకునే వీలుంది. వాణిజ్య బ్యాంకుల వద్ద డిపాజిట్ అయిన మొత్తంలో నగదుగా కొంత మొత్తాన్ని వాటి వద్దనే అట్టిపెట్టి (రోజువారి అవసరాలకు) మరికొంత మొత్తాన్ని ఆర్‌బీఐ దగ్గర సి.ఆర్.ఆర్. రూపంలో ఉంచుతుంది.

చివరగా ముద్రించి విడుదల చేసిన సొమ్మును సంక్షిప్తంగా ఇలా చెప్పవచ్చు.

$M = C + CR + OD$

ద్రవ్యం = ప్రజల వద్ద ఉన్న కరెన్సీ +

(M) (C)

బ్యాంకుల వద్ద ఉన్న మొత్తం +

(CR)

బ్యాంకులలో ఉన్న నగదు + సీఆర్ఆర్ నిధులు

ఆర్‌బీఐలో ఉన్న డిపాజిట్లు

(OD)

దీనినే శక్తిమంతమైన ద్రవ్యం అంటారు. ఆర్‌బీఐ దీనిని 'రిజర్వు ద్రవ్యం', 'ద్రవ్య ఆధారం', 'ప్రాథమిక ద్రవ్యం' అని కూడా పిలుస్తుంది. దీనినే ప్రాథమికంగా ద్రవ్య సప్లయ్ అంటారు.

ముద్రించి విడుదల చేసిన కరెన్సీ ($HPM/M_0 = C + CR + OD$) చేతులు మారిన కొద్దీ అది మరింత ద్రవ్యాన్ని సృష్టిస్తుంది. అందుకే దీనిని శక్తిమంతమైన ద్రవ్యం (High Power Money) అంటారు. శక్తిమంతమైన ద్రవ్యం నిర్ణీత కాలంలో CR (Cash Reserve with the Banks) అంటే వాణిజ్య బ్యాంకుల వద్ద ఉన్న నగదు నిల్వలు పరపతి సృష్టికి (ద్రవ్య సృష్టి) అధికంగా కారణమవుతుంది. బ్యాంకింగ్ రంగం అభివృద్ధి CRపై ఆధారపడి ఉంటుంది. 'ప్రజల వద్ద ఖర్చు పెట్టడానికి వీలుగా ఉన్న మొత్తం ద్రవ్య నిల్వనే' ద్రవ్య సరఫరా అంటారు. కొంతమంది ఆర్థికవేత్తలు ద్రవ్యం గురించి ఈ విధంగా పేర్కొన్నారు.

1) సాంప్రదాయక ఆర్థికవేత్తలు ద్రవ్యాన్ని మారక సాధనంగా పరిగణించి చెప్పారు.

   $M = C + DD$

   M = ద్రవ్యం, C = ప్రజల వద్దనున్న నగదు, DD = డిమాండ్ డిపాజిట్లు.

2) చికాగో విశ్వవిద్యాలయ ఆర్థికవేత్తల ప్రకారం ప్రజలు, బ్యాంకుల వద్ద ఉన్న డిమాండ్ డిపాజిట్లు మాత్రమే కాకుండా, బ్యాంకులలోని కాల పరిమితి డిపాజిట్లు కూడా ద్రవ్య సప్లయ్‌లో భాగంగా పరిగణించాలని పేర్కొన్నారు.

   $M = C + DD + TD$ (Term Deposits)

3) గుర్లే-షా ప్రకారం ప్రజల వద్ద ఉన్న కరెన్సీ, బ్యాంకుల వద్ద ఉన్న డిమాండ్ డిపాజిట్లు, బ్యాంకుల వద్దనున్న కాల పరిమితి డిపాజిట్లతో పాటు బ్యాంకేతర మధ్యవర్తులు ఇచ్చే అప్పులు, బ్యాంకుల లాభాలు, బ్యాంకుల వద్ద ఉన్న బాండ్ల విలువలను కలిపితేనే మొత్తం ద్రవ్య సప్లయ్‌కి సమానం అని పేర్కొన్నారు.

   M=C+DD+TD+బ్యాంకేతర మధ్యవర్తులు ఇచ్చే అప్పులు + బ్యాంకుల లాభాలు + బ్యాంకులలోని బాండ్ల విలువలు

4) రాడ్‌క్లిఫ్ నిర్వచనం ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాలో ఏ కారకాలు ఉంటాయనే చర్చ అనవసరం. ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్న మొత్తం ద్రవ్యస్థితిని ద్రవ్య సప్లయ్‌గా పేర్కొన్నారు.

ద్రవ్య నిల్వల కొలమానాలు

ముద్రించి విడుదల చేసిన ద్రవ్యం, బ్యాంకుల పరపతి సృష్టి వల్ల సృష్టించిన ద్రవ్యం ఏఏ రూపాల్లో నిక్షిప్తమై ఉందో తెలపటాన్నే ద్రవ్య నిల్వల కొలమానాలు అంటారు. రిజర్వుబ్యాంకు ద్రవ్య నిల్వలకు సంబంధించి విపులమైన దత్తాంశాన్ని సేకరించి, క్రోడీకరించి ప్రచురణల ద్వారా అందజేస్తుంది. రిజర్వుబ్యాంకు 1977లో అనుభవిక కొలమా నాలను, వాటి భాగాలను ప్రకటించింది. అవి

1. సంకుచిత లేదా సంప్రదాయ ద్రవ్య నిల్వ కొలమానం

ఆర్‌బీఐ దీనిని M_1గా వ్యవహరిస్తుంది. సాంప్రదాయ ఆర్థికవేత్తల దృష్టిలో ద్రవ్యసప్లయ్ కొలమానం ఇదే. నిత్య ఆర్థిక లావాదేవీల్లో మారక సాధనంగా సర్వసాధారణంగా అంగీకరించే అంశాలే ఈ కొలమానంలోకి వస్తాయి. M_1ను ఆర్‌బీఐ ఈ విధంగా నిర్వచించింది.

M_1 = ప్రజల వద్ద ఉన్న కరెన్సీ + వాణిజ్య బ్యాంకుల వద్ద ఉన్న డిమాండ్ డిపాజిట్లు + రిజర్వుబ్యాంకులో ఉండే ఇతర డిపాజిట్లు

($M_1 = C+DD+OD$)

• ఆర్‌బీఐ వద్ద ఉన్న డిపాజిట్లు నాలుగు రకాలుగా ఉంటాయి

ఎ) క్వాజీ ప్రభుత్వ సంస్థల డిపాజిట్లు

బి) రిజర్వు బ్యాంకు ఉద్యోగుల సహకార పరపతి సంఘ డిపాజిట్లు

సి) విదేశీ కేంద్ర బ్యాంకుల నిధులు

డి) IMF నెంబరు-2 అకౌంట్ నిల్వలు

M_1 లో ప్రముఖంగా ఉండేవి నోట్లు, నాణేలు, చెక్‌బుక్ డిపాజిట్లు అంటే అత్యంత ద్రవ్యత్వ లక్షణం కలిగినవి.

- అందుకే M_1కు ద్రవ్యత్వం ఎక్కువ
- భారతదేశంలో ద్రవ్యం అంటే M_1
- M_1లో ద్రవ్య నిల్వల కారకాలన్నీ ఉండవు కాబట్టి 'సంకుచిత ద్రవ్యం' అంటారు.

2) M_2 కొలమానం

→ $M_2 = M_1$ + పోస్టాఫీసు వద్దనున్న పొదుపు డిపాజిట్లు

M_1 కన్నా కొద్దిగా విస్తృతమైనదైన దీనిని ఏ అధ్యయనంలో గానీ, పరిశోధనలో గానీ ఉపయోగించరు. M_1 కంటే M_2కు ద్రవ్యత్వం తక్కువ. కారణం బ్యాంకులలో ఉన్న డబ్బుపై చెక్కులు రాసినట్లు, పోస్టాఫీసులో ఉన్న డబ్బుపై చేయలేం. దీనిని అతి తక్కువ సమీప ద్రవ్యంగా భావిస్తారు.

3) M_3 కొలమానం

$M_3 = M_1$ + వాణిజ్య బ్యాంకుల కాల పరిమితి డిపాజిట్లు

M_1తో పోల్చినపుడు M_3 విశాల ద్రవ్య కొలమానం.

చికాగో, పికాసో స్కూలు ఆర్థిక వేత్తల అధ్యయనంలో M_1కు బదులుగా M_3ని మెరుగైన ద్రవ్య కొలమానంగా భావించారు. ఇందులో ఎక్కువ ద్రవ్య నిల్వల అంశా లున్నాయి. అందుకే M_3కు 'విశాల ద్రవ్యం' అంటారు.

4) M_4 కొలమానం

→ $M_4 = M_3$ + పోస్టాఫీసు వద్దనున్న మొత్తం డిపాజిట్లు. ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యత్వ లక్షణాలున్న పూర్తి ద్రవ్య నిల్వలను సూచిస్తుంది. కాని 'తక్కువ ద్రవ్యత్వం' కలిగి ఉంటుంది. M_1 నుంచి M_4కు అవరోహణ క్రమంలో ద్రవ్యత్వం ఉంటుంది. రిజ ర్వుబ్యాంకు ప్రకారం తపాలా డిపాజిట్లకు బ్యాంకు డిపాజిట్ల కంటే తక్కువ ద్రవ్యత్వం ఉంటుంది. వై.వి. రెడ్డి వర్కింగ్ గ్రూప్ 1998 ప్రకారం.. తపాలా డిపాజిట్లు మొత్తం డిపాజిట్లలో 3 శాతం మాత్రమే ఉండటం వల్ల M_2, M_4 కొలమానాలకు ప్రాము ఖ్యత లేదు. అవసరమైతే వాటిని బ్యాంకు డిపా జిట్లతో విలీనం చేయవచ్చు.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. బ్యాంకుల పరపతి ప్రధానంగా దీనిపై ఆధా రపడుతుంది?

ఎ) నోట్లముద్రణబి) లోటు విత్తం

సి) బ్యాంకుల వద్దనున్న నగదు రిజర్వు

డి) ప్రజల వద్దనున్న కరెన్సీ

2. ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్న ఏ ద్రవ్యస్థితి నైనా ద్రవ్య సరఫరాగా పేర్కొనవచ్చని చెప్పినదెవరు?

ఎ) రాడ్‌క్లిఫ్ బి) గుర్లే-షా

సి) జె.ఎం. కీన్స్ డి) ఫ్రీడ్‌మాన్

3. శక్తిమంతమైన ద్రవ్యాన్ని గుర్తించండి?

ఎ) ప్రజల నగదు, బ్యాంకుల డిమాండ్ డిపాజిట్లు, ఆర్‌బీఐ డిపాజిట్లు

బి) ప్రజల కరెన్సీ, బ్యాంకుల కాలపరిమితి డిపాజిట్లు, ఆర్‌బీఐ నిధులు

సి)ప్రజల కరెన్సీ, బ్యాంకుల నగదు రిజర్వు, ఆర్‌బీఐ వద్దనున్న ఇతర డిపాజిట్లు

డి)ప్రజల నగదు, బ్యాంకుల డిమాండ్ డిపా జిట్లు, ఆర్‌బీఐ వద్ద ఉన్న Forex నిల్వ

4. M_1, M_3లు ప్రధానంగా దీనిపై ఆధారపడతాయి?

ఎ) రిజర్వు ద్రవ్యం బి) సమీప ద్రవ్యం

సి) చౌక ద్రవ్యం డి) విశాల ద్రవ్యం

5. సంకుచిత ద్రవ్యం అని దేనిని అంటారు?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_0

6. విశాల ద్రవ్యం అని దేనినంటారు?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

7. భారతదేశంలో ద్రవ్యం అంటే?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

8. ద్రవ్య కొలమానాల ద్రవ్యత్వం సాధారణంగా ఇలా ఉంటుంది?

ఎ) M_1 నుంచి M_4కు ఆరోహణ క్రమం

బి) M_1 నుంచి M_4కు అవరోహణ క్రమం

సి) M_2, M_4లకు తక్కువ ద్రవ్యత్వం

డి) M_1, M_3లకు ఎక్కువ ద్రవ్యత్వం

9. తక్కువ ద్రవ్యత్వం ఉన్న కొలమానం?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

జవాబులు	1	2	3	4	5	6	7	8	9
	C	A	C	A	A	C	A	B	D

నూతన ద్రవ్య నిల్వల కొలమానాలు

1997 డిసెంబర్‌లో అప్పటి ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ వై. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ద్రవ్యనిల్వల కొలమానాలను పునర్విభజన చేయటానికి కమిటీ వేశారు. ఆ కమిటీ తన నివేదికను జూన్ 23, 1998న సమర్పిస్తూ పునర్విభజన చేసిన కొలమానాలను మూడింటికి పరిమితం చేసింది.

M_4 కొలమానాన్ని పూర్తిగా తొలగించారు. M_1లో మార్పులు లేవు.

మార్పులు

$M_2 = M_1$ + బ్యాంకుల వద్ద ఉన్న పొదుపు డిపాజిట్లు + బ్యాంకులు విడుదల చేసిన Certificates of Deposits + ఒక సంవత్సరం కాల పరిమితికి లోబడి స్వీకరించిన డిపాజిట్లు

$M_3 = M_2$ + ఒక సంవత్సరానికి మించి స్వీకరించిన కాల పరిమితి డిపాజిట్లు + Call Money Market అప్పులు.

ప్రజల పొదుపు డిపాజిట్లను రెండుగా విభజించారు.

1) సంవత్సరం లోపు పరిపక్వత చెందే వాటిని స్వల్పకాలిక డిపాజిట్లు

2) ఏడాదిమించి పరిపక్వత గల వాటిని దీర్ఘకాలిక డిపాజిట్లు.

M_1, M_0 మధ్య పోలికలు, తేడాలు

$M_1 = C + DD + OD$

$M_0 = C + CR + OD$

రెండింటిలోను C (Cash with the people), OD (Other Deposits with RBI)లు సారూప్యత కలిగి ఉండగా, తేడా అనేది DD (Demand Deposits), CR (Cash Reserve with the Banks) మధ్యనే.

CR అనేది బ్యాంకుల వద్ద ఉన్న నగదు, CRR రూపంలో ఆర్‌బీఐ వద్ద చట్టబద్ధంగా ఉంచాల్సిన నగదును సూచిస్తుంది. ఒక రకంగా DD అనేది బ్యాంకుల దగ్గర ఉన్న CR నిధులతో సృష్టించే పరపతిపై ఆధారపడుతుంది. కాబట్టి M_0 ఒక రకంగా M_1 కు ఆధారం.

ద్రవ్య గుణకం : (Money Multiplier)

ద్రవ్య సప్లయ్ సిద్ధాంతం ప్రకారం.. ద్రవ్య సప్లయ్ అంటే పెరిగిన రిజర్వు ద్రవ్యం (M_0) స్థితి. అంటే ప్రభుత్వ లోటును పూడ్చడానికి ఆర్‌బీఐ ముద్రించిన ద్రవ్యం చలామణి అయ్యి, నిర్ణీత కాలానికి ఎంత పరిమాణానికి అది చేరుతుందో ఆ మొత్తమే ద్రవ్య సప్లయ్.

$M_0 \times V$ (దాని చలామణి వేగం) M_3కి సమానం. అదే మొత్తం ద్రవ్య సప్లయ్‌కి సమానంగా చెప్పవచ్చు. M_3ని M_0 (H ద్రవ్యం)తో భాగిస్తే ముద్రించి విడుదల చేసిన ద్రవ్యం చలామణి అయ్యి నిర్ణీత కాలంలో ఎన్ని రెట్ల అదనపు ద్రవ్యం సృష్టిస్తుందో తెలిపేదే ద్రవ్య గుణకం.

ద్రవ్య గుణకం = M_3/M_0

రిజర్వు బ్యాంకు ఇచ్చిన పరపతి ఒక రూపాయి పెరిగితే, M_3 లోని పెరుగుదల దానికి కొన్ని రెట్లు ఉంటుంది. ఎన్ని రెట్లు అనేది ద్రవ్య గుణకం విలువను బట్టి ఉంటుంది. సంక్షిప్తంగా ద్రవ్య సరఫరాను ప్రభావితం చేసే కారకాలన్నింటిలో అతి ముఖ్యమైంది ప్రభుత్వానికి రిజర్వు బ్యాంకు కల్పించే పరపతి. ఈ పరపతి H ద్రవ్యం పరిమాణాన్ని పెంచి తద్వారా M_3ని పెంచుతుంది.

ప్రాక్టీస్ ప్రశ్నలు

1. రిజర్వు ద్రవ్యం (M_0), M_1 మధ్య పోలికలు?

ఎ) C, CRలు సమానంగా ఉంటాయి

బి) C, DDలు సమానంగా ఉంటాయి

సి) DD, ODలు సమానంగా ఉంటాయి

డి) CC, ODలు సమానంగా ఉంటాయి

2. శక్తిమంతమైన ద్రవ్యం (M_0), M_1కు మధ్య భేదం?

ఎ) M_0లోని రిజర్వు బ్యాంకు ఇతర డిపాజిట్లు M_1లో ఉండవు

బి) M_1లోని డిమాండ్ డిపాజిట్లు M_0 లో ఉండవు

సి) బ్యాంకుల మొత్తం డిపాజిట్లను M_0 సూచిస్తుండగా, M_1 పాక్షిక డిపాజిట్లనే సూచిస్తుంది

డి) M_0, M_1కు తేడా లేదు

3. ద్రవ్య సప్లయ్‌కి ఆధారం?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_0

4. మెరుగైన ద్రవ్య కొలమానం?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

5. ద్రవ్య పరిశోధనలో పెద్దగా ఉపయోగపడని ద్రవ్య కొలమానం?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

6. ఆర్థిక వ్యవస్థలోని పూర్తి ద్రవ్య నిల్వలను సూచించే ద్రవ్య కొలమానం?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

7. గతంలోని ఏ ద్రవ్య కొలమానం ఇటీవల తొలగించారు?

ఎ) M_1 బి) M_2 సి) M_3 డి) M_4

8. **ద్రవ్య కొలమానాల పునర్విభజనలో ఏ డిపాజిట్లను తొలగించారు?**

ఎ) పోస్టాఫీసు డిపాజిట్లు

బి) వాణిజ్య బ్యాంకు డిమాండ్ డిపాజిట్లు

సి)రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న డిపాజిట్లు

డి)వాణిజ్య బ్యాంకుల కాల పరిమితి డిపాజిట్లు

9. **Call Money Market అప్పులు ఏ కొలమానంలో ఉంటాయి?**

ఎ) M_1 బి) M_2 సి) M_3

డి) ఏదీకాదు

10. **నూతన ద్రవ్య నిల్వల కొలమానం ప్రకారం M_3లో M_1 + Call Money Market అప్పులతో పాటు మరొక అంశం?**

ఎ) స్వల్పకాలిక అప్పులు బి) దీర్ఘకాలిక డిపాజిట్లు

సి) సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్లు డి) బ్యాంకుల పొదుపు డిపాజిట్లు

జవాబులు

1	2	3	4	5	6	7	8	9	10
D	C	D	C	B	D	D	A	C	B